ప్రమాదవశాత్తు చెరువులో పడి ఒకరి మృతి

సోన్, మార్చి 9 : సోన్ మండలంలోని సిద్దులకుంట గ్రామానికి చెందిన దేవొల్ల శ్రీను (30) ఆదివారం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్ కే.గోపి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..మాదాపూర్ శివారులోని శిలోరి చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎడ్లబండిని ఢీకొన్న బైక్

- ఒకరి మృతి

కాశీనాథ్ (ఫైల్)

బజార్‌హత్నూర్, మార్చి 9 : బజార్‌హత్నూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఎడ్లబండిని ఢీ కొని ఒకరు మృతి చెందిన ఘటన ఆదివారం బజార్‌హత్నూర్ మండలంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే స్థానిక ఎస్ఐ అప్పారావు తెలిపిన వివరాల ప్రకారం..కోల్హారి గ్రామానికి చెందిన కాలే కాశీనాథ్ (55) బైక్‌పై బజార్‌హత్నూర్ నుంచి కోల్హారి గ్రామానికి వెళ్లే మార్గంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఎడ్ల బండిని ఢీ కొని కాలే కాశీనాథ్ ప్రమాదానికి గురికావడంతో అటు వైపుగా వెళ్లే ప్రయాణికులు గమనించి బజార్‌హత్నూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించి ప్రథమచికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం బోథ్ ఏరియా దవాఖాన తరలించే క్రమంలో మార్గ మధ్యలో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు మృతుడి కుమారుడు రాందాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

భైంసాలో చోరీ

భైంసా, మార్చి, 9 : పట్టణంలోని గంగాధర్ అనే వ్యక్తి ఇంట్లో దొంగతనం జరిగినట్లు పట్టణ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. 6న కుభీర్ మండలంలోని జామ్‌గాం గ్రామంలో ఫంక్షన్ ఉన్నదని ఇంటికి తాళం వేసి వెళ్లగా ఆదివారం ఉదయం ఇంటి ముందర ఉండే కొత్తకాపు మల్లేశ్ ఫోన్ చేసి మీ ఇంటి తాళం పగలగొట్టి ఉందని, ఇంట్లో సామాన్లు చిందరవందరగా పడేసి ఉన్నాయని తెలపగా వచ్చి చూసే సరికి బెడ్‌రూంలో ఉన్న బీరువా పగలగొట్టి లక్ష రూపాయల నగదు దొంగలించినట్లు బాధితుడు పేర్కొన్నాడన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆదిలాబాద్ బైక్..

ఎదులాపురం, మార్చి 9 : ద్విచక్ర వాహనం చోరీకి గురైనట్లు వన్ టౌన్ సీఐ బీ.సునీల్ కుమార్ తెలిపారు. అశోక్ రోడ్డుకు చెందిన బీ.కిషన్ ఆదివారం తన బైక్‌ను కూరగాయలు మార్కెట్ వద్ద ఉంచి లోనికి వెళ్లాడు. కూరగాయలు తీసుకొని తిరిగి వచ్చి చూసి సరికి ద్విచక్ర వాహనం కనిపించలేదు. కిషన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

ఇంటర్ విద్యార్థిని చితకబాదిన వార్డెన్

నిజామాబాద్‌లోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఘటన


విద్యార్థి చేతికి పడిన వాతలు

వినాయక్‌నగర్, మార్చి 9 : నిజామాబాద్ రూరల్ పరిధిలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో విద్యార్థిని వార్డెన్ వాతలు పడేలా కొట్టిన ఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకున్నది. గంగస్థాన్ ఏరియాలో ఉన్న ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో నిర్మల్ జిల్లాకు చెందిన ఓ బాలుడు ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఇంటర్ పరీక్షలు జరుగుతుండడంతో కళాశాల హాస్టల్ గదిలో ఉన్న సదరు విద్యార్థి సాయంత్రం పడుకొని ఉన్నాడు. అదే సమయంలో వచ్చిన హాస్టల్ ఇన్‌చార్జి సదరు విద్యార్థిని కొట్టాడు. విద్యార్థి ఎడమ చేయి భుజం కింద వాతలు పడ్డాయి. ఈ విషయం సదరు విద్యార్థి తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి తెలిపాడు. విద్యార్థి కుటుంబీకులు హాస్టల్‌కు వచ్చి, కళాశాల బాధ్యులకు ఫిర్యాదు చేశారు. విద్యార్థిని వార్డెన్ కొట్టిన ఘటనపై రూరల్ ఎస్సై మహ్మద్ ఆరిఫ్‌ను వివరణ కోరగా.. విద్యార్థి, అతడి కుటుంబీకులు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి విషయాన్ని వివరించారని, కానీ ఎలాంటి ఫిర్యాదు చేయలేదని తెలిపారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

లక్షెట్టిపేట, మార్చి 9 : లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధి ఇటిక్యాలలో ఆదివారం విద్యుదాఘాతంతో గంధం తిరుమల (42) మృతి చెందినట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. ఆదివారం ఉదయం తిరుమల స్నానం కోసమని వేడినీళ్లు పెట్టుకునేందుకు బకెట్‌లో హీటర్ పెడుతుండగా, ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురైంది. తిరుమలకు భర్త తిరుపతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తల్లి భాగ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి

మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మూగ శ్రీనివాస్

ఎదులాపురం, మార్చి 9 : నూతన పీఆర్సీని వెంటనే ప్రకటించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మూగ శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్టీయూ భవన్‌లో ఆదిలాబాద్ జిల్లా శాఖ ప్రథమ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయులను ఎస్టీయూ ఆదిలాబాద్ జిల్లా శాఖ ఘనంగా సన్మానించారు. మహిళా దినోత్సవం సందర్భంగా సమావేశంలో పాల్గొన్న మహిళా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహిళా సాధికారత, వివిధ రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. ప్రథమ కార్యవర్గ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మూగ శ్రీనివాస్, జాదవ్ అశోక్ కుమార్ మాట్లాడుతూ నూతన పీఆర్సీని ప్రకటించాలని, ఈ కుభేర్‌లో ఉన్న అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్లు వెంటనే రిలీజ్ చేయాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెజ్జంకి రవీంద్ర, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి దిలేశ్ హన్, రాష్ట్ర క్రీడల కన్వీనర్ పుప్పాల నరేందర్ జిల్లా కోశాధికారి భానోత్ మనోహర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు జాదవ్ రవికుమార్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

రోడ్డు నిబంధనలు పాటించాలి

మాట్లాడుతున్న ఎస్ఐ ప్రవీణ్‌కుమార్

బోథ్, మార్చి 9 : ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆదివారం బోథ్ పట్టణంలోని 23 ఆటోలను పోలీస్ స్టేషన్లో తనిఖీ చేసి ఆటోలకు ఉన్న ఇన్‌స్టాగ్రామ్ స్టిక్కర్లను తొలగించారు. డ్రైవర్ సీటు పక్కన అదనపు సీట్లను తొలగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను ఆటో ఎక్కించుకోవదన్నారు. మద్యం తాగి నడుపవద్దని, ఆటోల్లో సౌండ్ సిస్టమ్ పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటోకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పోలీస్ సిబ్బంది, తదితరులుపాల్గొన్నారు.

క్రీడా పోటీలతో యువతలో స్నేహభావం

క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ ముకాడే ఉత్తమ్

ఇంద్రవెల్లి, మార్చి 9 : గ్రామీణ ప్రాంతంలో వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించడంతో యువతలో మంచి స్నేహాభావాలు ఏర్పడుతుందని ఏఎంసీ చైర్మన్ ముకాడే ఉత్తమ్ అన్నారు. ఆదివారం మండలంలోని ఏమాయికుంట గ్రామపంచాయతీ పరిధిలోని మైదానంలో ఈగల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయిలోని క్రికెట్ ఆటల పోటీలను ఏఎంసీ చైర్మన్ ముకాడే ఉత్తమ్, మండలంలోని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులతో కలిసి క్రికెట్ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మొదటి బహుమతిగా రూ. 1లక్ష రూపాయలు, రెండవ బహుమతిగా 50వేల రూపాయలు అందిస్తామని ఈగల్ యూత్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుతోపాటు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రాణించాలన్నారు. గ్రామాల్లో ఆటలపోటీలు నిర్వహించి యువతల్లో మంచి స్నేహాభావాన్ని పెంపొందించడం అభినందనీమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిలానీబేగ్, జాదవ్ లఖన్‌సింగ్, కోరెంగా సుంకట్‌రావ్, ఎండీ జునైద్, చింతవార్ దీపక్, చింతవార్ సంతోష్, ప్రకాశ్, యూత్ సభ్యులు థిట్టే సుమిద్, ఎంఏ అసిఫ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సావిత్రీబాయి ఫూలే వర్ధంతి

ఎదులాపురం, మార్చి 9 : భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి ఫూలే 128వ వర్ధంతిని జిల్లా కేంద్రంలో అఖిల భారతీయ మాలి మహా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటలకు సాంఘిక సంక్షేమ శాఖ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు ఫూలే, సావిత్రీబాయి ఫూలే దంపతుల విగ్రహాలకు పూల మాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పిస్తామని తెలిపారు. సాయంత్రం ఏడు గంటలకు జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీలోని ఫూలే గెస్ట్ హౌస్‌లో సావిత్రీబాయి ఫూలే మహిళా మండలి ఆధ్వర్యంలో సావిత్రీబాయి ఫూలే 128వ వర్ధంతి కార్యక్రమాలు ఉంటాయని ఇందులో ముందుగా సావిత్రీబాయి ఫూలే చిత్రపటం వద్ద కొవ్వొత్తుతో నివాళులరిస్తామని తెలిపారు. ఆ తర్వాత వక్తల ప్రసంగాలు ఉంటాయని కార్యక్రమానంతరం ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఉదయం, సాయంత్రం జరిగే కార్యక్రమంలో మాలి సంఘ క్రియాశీల కార్యకర్తలు, సావిత్రీబాయి ఫూలే మహిళా మండలి సభ్యులు కుటుంబ సమేతంగా హాజరై ఆ మహాతల్లికి నివాళులర్పించాలని, ఆమె స్ఫూర్తిని ప్రజల్లో తీసుకెళ్లే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగించాలి

చిత్రపటానికి పూలమలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఎదులాపురం, మార్చి9: విప్లవ మేధావి ప్రతిఘటన ఉద్యమ దశపతి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవన్న ఆశయ సాధనకు కృషియ చేయాలని సీపీఐఎంఎల్ న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీ వెంకట నారాయణ అన్నారు. ఆదివారం పట్టణంలోని కుమ్రం భీం భవనంలో రాయల సుభాష్ చంద్రబోస్ 9వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీ వెంకట నారాయణ మాట్లాడుతూ.. పంటలకు గిట్టుబాటు ధరలు, విద్య, వైద్య రంగాలు, కార్మిక రంగ సమస్యలు, భూ సమస్యలు తాగునీటి కోసం, సాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాజెక్టుల కోసం ప్రజా సంఘాలు పోరాడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు నర్సింగ్, దేవిదాస్, పీడీఎస్ఓ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హరీశ్, గణేశ్ ఐఎఫ్‌టీయూ నాయకులు ఉల్గరాజ్, కొండయ్య, కిషన్, పీవోడబ్ల్యూ జిల్లా నాయకులు లక్ష్మి, రాజు భాయ్ తదితరులున్నారు.

ప్రారంభానికి దూరంగా..

- ప్రహరీ లేక వినియోగంలోకి రాని కసూర్బా పాఠశాల నూతన భవనం
- కోట్ల రూపాయలు వెచ్చించినా విద్యార్థినులకు తప్పని తిప్పలు

ప్రహరీ లేక ప్రారంభానికి నోచుకోని సోన్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల భవనం

సోన్, మార్చి 9 : 'అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని' అనే సామెత చందంగా మారింది..సోన్ మండలంలోని కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థుల పరిస్థితి. కోట్లు రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనానికి ప్రహరీ లేకపోవడం తో వినియోగంలోకి తేవడానికి మాత్రం అధికారులు వెనుకంజ వేస్తున్నారు. దీంతో విద్యార్థినులు పాత భవనంలో అరకొర వసతుల మధ్య ఇబ్బంది పడుతున్నారు. సోన్ మండల కేంద్రానికి మంజూరైన కేజీబీవీ పాఠశాల భవన నిర్మాణం ఇప్పటికే పూర్తయి దాదాపు ఏడాది పైగా కావస్తున్నది. అయినా ప్రహరీకి నిధులు మంజూరైనా ప్రహరీ నిర్మాణంలో తాత్సారం విద్యార్థినుల పాలిట పెను శాపమవుతున్నది. సోన్ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం. ప్రస్తుతం నిర్మల్ పట్టణంలోని సోఫీనగర్ గురుకులం విద్యాలయం వెనుక ఉన్న కేజీబీవీ పాఠశాలలో నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.3.50 కోట్లతో సోన్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని నిర్మాణ పనులను చేపట్టారు. డిసెంబర్ 2022లో అప్పటి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. సర్వంగ సుందరంగా పూర్తి చేశారు. నూతన భవనాన్ని ప్రైవేట్ పాఠశాలకు దీటుగా నిర్మించినప్పటికీ కేవలం ప్రహరీ లేదన్న కారణంతో నూతన భవనం వినియోగంలోకి తేవడానికి గతేడాది పైగా వెనుకంజ వేస్తున్నారు.

డార్మిటరీ తరగతి గది..

ప్రస్తుతం సోఫీనగర్ కేజీబీవీలో అరకొర వసతుల మధ్య కస్తూర్బా పాఠశాలను రెండేళ్ల నుంచి నెట్టుకొస్తున్నారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ఉండగా మొత్తం 500 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థినులు బస చేసే డార్మిటరనే తరగతి గదిగా వినియోగిస్తుండగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాష్‌రూంలు సైతం సరిపడా లేకపోవడంతో తీవ్ర అపసోపాలు పడుతున్నారు. బోధన అభ్యసన ఒకవైపు కొనసాగుతుండగా అదే గదిలో విద్యార్థినులకు సంబంధించిన ట్రంక్‌పెట్టెలు, బట్టలు గదుల్లో నిండిపోయి కనిపిస్తున్నాయి. ప్రహరీ నిర్మించలేదన్న కారణంతో రెండేళ్ల పాటు అక్కడే కేజీబీవీ పాఠశాల నిర్వహణ కొనసాగుతున్నది. హాస్టల్ వసతితో కూడిన సౌకర్యాలు అరకొరగా ఉండడంతో విద్యార్థినులతో పాటు తల్లిదండ్రులు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నెలకోసారి ఎలర్జీ, జ్వరాలు వస్తున్నాయి

మా పాప మధుశ్రీ, ఏడో తరగతి చదువుతున్నది. అయితే సోన్ కేజీబీవీ పాఠశాలలో ఆరో తరగతి అడ్మిషన్ చేశాను. నిర్మల్ పట్టణంలోని సోఫీనగర్‌లోని రెండేళ్ల నుంచి కేజీబీవీ పాఠశాలలో చదువుతున్నది. అక్కడ సరైన సౌకర్యాలు, వసతులు లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. మా పాపను నెలకోసారి దవాఖానకు తీసుకెళ్లాల్సి వస్తున్నది. కొత్త బిల్డింగ్‌కు ప్రహరీని పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని కోరుతున్నాం.

-శెట్‌పల్లి మహేందర్, విద్యార్థిని తండ్రి, గంజాల్

పేదలపై ఆటవీశాఖ అధికారుల దౌర్జన్యం

- సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ

అక్రమంగా తమ ఇండ్లను తొలగించారని ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

ఖానాపూర్, మార్చి 9: ఇరవై ఏండ్ల నుంచి ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న నిరుపేద ప్రజలపై ఆటవీశాఖ అధికారులు దౌర్జన్యం చూపుతున్నారని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేశ్ ఆరోపించారు. ఆదివారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని రంగపేట గ్రామ శివారులో నివాసం ఉంటున్న 70 మంది ఇండ్లను ఆటవీశాఖ అధికారులు నెలమట్టం చేయడంతో బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. 2004 సంవత్సరంలో వైఎస్ఆర్ హయాంలో ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లను నిర్మించుకోని పంచాయితీ కార్యాలయంలో ఏటా పన్నులు చెల్లిస్తున్నప్పటికి నోటీసులు ఇవ్వకుండా తొలగించడంపై ధ్వజమెత్తారు. అక్రమంగా పేద ప్రజలపై జూలుం చూపిస్తున్న ఆటవీశాఖ అధికారులపై విచారణ జరిపి ఉన్నతాధికారులు పేద ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ సీపీఐ(ఎంఎల్) నాయకులు లింగన్న, స్వామి, శేఖర్, గంగన్న, భీంరావు తదితరులు ఉన్నారు.

అటవీశాఖ అధికారులు తొలగించిన ఇండ్లు

ఘనంగా అ'పూర్వ' సమ్మేళనాలు

- విద్య నేర్పిన గురువులకు సన్మానం

ఇచ్చోడ : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు


నర్సాపూర్ (జి) : ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

ఇచ్చోడ, మార్చి 9 : ఇచ్చోడ మండలంలో బోరిగామ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 1991-92లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అప్పటి గురువులను మెమోంటో తోపాటు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పెన్నులు, ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నారాయణరెడ్డి, ఉపాధ్యాయు లు విఠల్ రావ్, భూమన్న, భోజన్న, భరత్ కుమార్, బీ.రామ్ రెడ్డి, జనార్దన్ రావ్, పూర్వ విద్యార్థులు ముస్కు రమేశ్ రెడ్డి, ఉంటే ప్రవీణ్ రెడ్డి, కట్కం నారాయణ, లక్ష్మణ్, ఏలేటి నరసింహారెడ్డి, పిట్ల గంగేశ్వర్, క్యాతం రమణారెడ్డి, కుంబోజీ బ్రహ్మయ్య, పార్టీ టీ.రమేశ్‌రెడ్డి, నానందుల బుచ్చన్న, జాకీర్, జలజ, శశిరేఖ, మమత, నయనత పాల్గొన్నారు.

నిర్మల్ జిల్లాలో..

నిర్మల్ అర్బన్, మార్చి 9 : నిర్మల్ జిల్లా కేంద్రంలోని జుమ్మెరాత్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994-95 బ్యాచ్‌లో పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ 30 ఏండ్ల తర్వాత ఒక్కచోట చేరి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించి తమ గురు భక్తిని చాటుకున్నారు. చదువుకున్న రోజుల్లో చేసిన అల్లరిని గుర్తు చేసుకుని మురిసిపోయారు. అనంతరం కుటుంబ సంక్షేమాలను పంచుకున్నారు.

సిర్సన్న జడ్పీ పాఠశాలలో..

బేల, సిర్సన్న ఉన్నత పాఠశాలలో ..

బేల, మార్చి 9 : మండలంలోని సిర్సన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు అలరించాయి. అప్పటి గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులున్నారు.

బోథ్‌లో..

బోథ్, మార్చి 9 : బోథ్‌లోని ప్రగతి విద్యా నికేతన్‌లో చదివిన 2004-05 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల ఒక చోట చేరారు. ఆదివారం పొచ్చెర క్రాస్ రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్నారు. చదువు నేర్పిన గురువులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల స్థిరపడ్డ విద్యార్థులు పాల్గొన్నారు.

జైనథ్ మండలంలో..

జైనథ్, మార్చి 9 : మండలంలోని ప్రగతి పాఠశాలలో 2004-05 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమ అనుభవాలు పంచుకున్నారు. చదువు నేర్పిన గురువులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సాపూర్ (జి)లో..

నర్సాపూర్ (జి), మార్చి, 9 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఆదివారం 1997-98 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు 27 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించి మెమోంటోలు అందజేశారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో అప్పటి హెచ్ఎం చిన్నా రెడ్డి, ఉపాధ్యాయులు భోజా రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మురళిధర్, నర్సయ్య, సుధీర్, రమేశ్, లింగన్న, ఇస్రార్ అహ్మద్, సిరాజుద్దీన్, జనార్దన్ రెడ్డి, చంద్రాగౌడ్, విఠల్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, రాజేశ్వర్, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్, లాఫింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2 కే రన్

2 కే రన్ లో వాకర్స్, లాఫింగ్ క్లబ్ సభ్యులు

నిర్మల్ అర్బన్, మార్చి 9 : వాకర్స్ అండ్ లాఫింగ్ అసోసియేషన్ (వాలా) అసోసియేషన్ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్మల్ పట్టణంలో 2కే రన్‌ను నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి అసోసియేషన్ అధ్యక్షుడు నాలం శ్రీనివాస్ 2 కే రన్‌ను ప్రారంభించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని పలు ప్రధాన వీధుల గుండా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వాకర్స్‌కు వివిధ ఆటలపోటీల కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన జీవితానికి ప్రతి ఒక్కరూ వాకింగ్, లాఫింగ్ అలవాటు చేసుకోవాలని సూచించారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

సోన్, మార్చి 9 : నిర్మల్ మండలంలోని చిట్యాల్ నుంచి గాంధీనగర్ గ్రామం వరకు రూ. 25కోట్లతో ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. చిట్యాల్ గ్రామస్తులు ఎల్లప్పుడూ అండగా ఉన్నారని, ఈ గ్రామాభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ రోడ్డు నిర్మాణం రాబోయే రెండు నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మార గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

నర్సాపూర్ (జి), మార్చి, 9 : నేడు సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసేందుకు నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి రానున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు బర్కుంట నరేందర్ తెలిపారు.

విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధే లక్ష్యం

- ట్రిపుల్ఐటీ వీసీ గోవర్ధన్

మాట్లాడుతున్న వీసీ గోవర్ధన్

బాసర, మార్చి 9 : విద్యార్థుల అభివృద్ధే తమ లక్ష్యమని బాసర ట్రిపుల్ఐటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫేసర్ గోవర్ధన్ అన్నారు. ఆదివారం ఆర్జీయూకేటీలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్జీయూకేటీలోని ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం, ఎన్ఐటీటీటీఆర్ చండీగఢ్‌తో కలిసి, మార్చి 3 న ప్రారంభం అయిన ఉచిత సిమ్యులేటర్‌లను ఉపయోగించి ఈసీఈ ల్యాబ్ సబ్జెక్టులను బోధించడం అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఆదివారం విజయవంతంగా ముగిసిందన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు ఆచరణాత్మక నైపుణ్యాలను పెంపొందించేందుకు విద్యా పాఠ్యాంశాలు, ఉచిత సిమ్యులేటర్‌లను ప్రవేశ పెట్టడం, అమలు ప్రాముఖ్యతను వివరించారు. ఈసీఈ విభాగం నుంచి 17 మంది ఫ్యాకల్టీ సభ్యులు, 8 మంది ల్యాబ్ సిబ్బంది హాజరై ఇంటర్ డిసిప్లీనరీ సబ్జెక్టుల వివిధ ల్యాబ్‌లను ప్రదర్శించడంపై దృష్టి సారించిందని పేర్కొన్నారు. కవర్ చేయబడిన సిమ్యులేటర్‌లో వర్చువల్ ల్యాబ్‌లు, మల్టీసిమ్‌లైన్, ల్యాబ్‌లైవ్, టింకర్‌క్యాడ్, వ